మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

17వ వసంతంలోకి

ఆదివారం 5 మే 2024 పేజీలు 8



- యథేచ్ఛగా అక్రమ మట్టి తరలింపు
- అంత రెవెన్యూ పోలీస్ శాఖ కన్నుసన్నాల్లోనే ?
- కరిగిపోతున్న చెరువులు, పెరిగిపోతున్న అక్రమ బట్టీలు
- ఎన్నికల కోడ్ ఈ వ్యాపారానికి వర్తించదా?

# తవ్వుకునోడికి తవ్వుకున్నంత

**నారాయణపేటటౌన్, మేజర్‌న్యూస్:** నారాయణ పేట, జిల్లా కేంద్రంలో యథేచ్ఛగా అక్రమ నల్లమట్టి తరలింపు నడుస్తుంది. టన్నుల కొద్దీ మట్టిని పదుల కొద్ది టిప్పర్‌లతో తవ్వుకున్నోడికి తవ్వుకున్నంత అక్రమ ఇటుక బట్టి లకి అక్రమంగా మట్టినీ ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. గత కొన్ని రోజులుగా పేట మండలంలోని భైరం కొండ ఊరచెరువు సింగారం చెరువుతోపాటు దామరగిద్ద మండలంలోని ఆశన్‌పల్లి లక్ష్మిపూర్ గ్రామాల చెరువుల నుండి యథేచ్ఛగా అక్రమ మట్టి జేసిబిలతో తవ్వుతూ ఇట్టి మట్టిని అక్రమంగా పేట జిల్లా కేంద్రం పక్కన వెలసిన ఇటుక బట్టిలకు తరలిస్తున్నారు. మైనింగ్ డిపార్ట్మెంట్, రెవెన్యూ డిపార్ట్మెంట్ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. సొంత పట్టగలిగిన భూముల నుండి కూడా మట్టి తవ్వకాలు చేపట్టాలంటే వాటికి సంబంధించిన అధికారుల నుండి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. మిగతా 2లో

### నంబర్‌ప్లేట్ లేనివాహనాలతో దందా...



ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలో సాగుతున్న అక్రమ దందాల్లో ఎక్కువగా నెంబర్‌ప్లేట్ లేని వాహనాల ద్వారానే సాగుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా జేసీబీలు, ట్రాక్టర్లు, టిప్పర్‌లతో అక్రమంగా నల్లమట్టిని దందాలు చేస్తూరోడ్లపై దర్జాగా తిరుగుతూ ప్రభుత్వ ధనాన్ని స్వాహా చేస్తున్నారు. రోజుకూలీ పని చేసుకొనేందుకు వచ్చే కూలీల వాహనాలు రోడ్డుపై కనిపిస్తే చాలన్‌లు వేసే సంబంధిత శాఖ అధికారులకు నంబర్ ప్లేట్ లేని వాహనాలు కనిపించడం లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఉద్యోగ రీత్యా పోలీసులు, రెవెన్యూ అధికారులు అరకొరగా తనిఖీలు చేస్తున్నప్పటికీ కొందరు బడా నాయకుల నుంచి ఫోన్ లు రావడంతో చేసేదేమీ లేక తనకేమి తెలియనట్లు వదిలేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలాంటి అక్రమ మట్టి దంద పై సంబం ధిత విభాగాల అధికారులు అందరూ దృష్టి సారించి కట్టడి చేయాలని, లేకపోతే చెరువులు గుట్టలు లూటీ అవుతాయని పలువురు కోరుతున్నారు. ఈ విషయమై పేట తహశీల్దార్‌ను మట్టి తరలింపు పైవివరణ కోరగా, ఎవరు అనుమతి తీసుకో లేదని, ఎలక్షన్ సమయంలో ఎవ్వరికి అనుమతులు అధికారికంగా ఇవ్వలేదు, కొద్ది రోజులలో పార్లమెంటు ఎలక్షన్ ఉండటం వలన అధికారులు అందరం బిజీగా ఉండటం జరిగింది. రెవెన్యూ సిబ్బందిని పంపి వాటిపై విచారణ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# హజ్ యాత్రికులకు టీకాలు

## - ఎమ్మెల్యే డాక్టర్ కుచుకుళ్ళ రాజేష్ రెడ్డి



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ ప్రజల సుభిక్షంకోసం ప్రార్థించాలని ఎమ్మెల్యే డాక్టర్ కుచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. శనివారం రూబీ గార్డెన్‌లో జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేఖ్ ఫరీద్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన శిక్షణ శిబిరానికి డాక్టర్ కుచుకుళ్ళ రాజేష్ రెడ్డి ముఖ్యాఅతిథి గా పాల్గొని ప్రసంగిస్తూ ముస్లింలు పవిత్రంగా భావించే హజ్ యాత్రలో దేశం కోసం రాష్ట్రం కోసం పుట్టిన గడ్డ కోసం మంచి జరగాలని అల్లాతో ప్రార్థించాలని ఎమ్మెల్యే కోరారు. నిష్టతో హజ్ యాత్రను పూర్తి చేసుకోవాలని, క్షేమంగా వెళ్లి రావాలని




ఆయన ఆకాంక్షి హజ్ యాత్రకు వెళుతున్న వారిని అయన అభినందించారు. అనంతరం ఆయన వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలిసి హజ్ యాత్ర కు వెళ్లే వారికి టీకాలు వేశారు. యాత్రకు వెళ్లే వారు ఆధ్యాత్మిక చింతనతో మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా నుండి యాత్రకు వెళ్తున్న కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి, నాగర్ కర్నూల్ ప్రాంతాలకు చెందిన భక్తులు, హజ్ సొసైటీ బాధ్యులు ముహమ్మద్ ఇబ్రహీం, మహ్మద్ అబ్దుల్ హక్, శుకుర్,అమీర్ పాషా,నూరుల్ హఖ్ లతో పాటు కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు హబీబ్ ఉర్ రెహమాన్, కౌన్సిలర్ లు కావాలి శ్రీనివాసులు, ముహమ్మద్ నిజాం, మహమ్మద్ ఖాదర్, ముస్లిం మత పెద్దలు ముహమ్మద్ సాదిక్ పాషా, యాకూబ్ బాబాజీర్ లతోపాటు హజ్ సొసైటీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కురుమూర్తి స్వామి సాక్షిగా

# రుణమాఫీ చేసి తీరుతా





- ఢిల్లీ దొంగలకు సద్దులు మోస్తున్న డీకే అరుణకు ఓటమి తప్పదు
- గజ్వేల్ నుండి కేడీ వచ్చినా ఢిల్లీ నుండి మోడీ వచ్చినా గెలిచేది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే
- పాలమూరు బిడ్డగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటా
- మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థులు లక్ష మెజార్టీతో గెలిపించండి
- కొత్తకోట కార్నర్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** కురుమూర్తి స్వామి సాక్షిగా ఆగస్టు 15 నాటికి రూ. 2 లక్షల రుణమాఫీ చేసి తీరుతానని ఢిల్లీ నుండి మోడీ వచ్చినా... గజ్వేల్ నుండి కేడీ వచ్చినా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థులే భారీ విజయం సాధిస్తారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి కొత్తకోట మున్సిపాలిటీలోని చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి దేవరకద్ర, వనపర్తి నియోజకవర్గాల నుంచి వేలాదిగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీ నుండి మిగతా 2లో





### ముదిరాజులందరూ అభివృద్ధి వైపు నడవాలి : వంశీచంద్ రెడ్డి

గత పది సంవత్సరాలుగా తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చిన బీజేపీ పార్టీని కర్రు కాల్చి బుద్ధి చెప్పాలన్నారు. ఏబిసిడి వర్గీకరణ, ముదిరాజ్ లను ఏ గ్రూప్ లో,బోయలకు ఎస్టీ జాబితాలో చేర్చాలన్న, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలన్న ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థులు వంశీచందర్ రెడ్డి, డాక్టర్ మల్లు రవి లను లక్ష మెజారిటీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
5 మే 2024

## కాంగ్రెస్, బిజెపి నాయకుల మాయమాటలు నమోదు



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** బిజెపి కాంగ్రెస్ నాయకుల మాయమాటలు ఎవరు నమ్మోద్దని పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల్ల వెంకటేశ్వర్ రెడ్డి అనారు మండలపరిదిలోని శనివారం నాడు. గద్దె గూడెం. పర్యటించి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ హయంతోనే ప్రజలకు సరైన న్యాయంజరుగుతుందని. మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రపంచంలోనే దేశంలోని పథకాలు అభివృద్ధి పనులు చేశారని కావున మళ్లీ. ఎంపీ అభ్యర్థిగా నిలబడ్డ.నానుమెజారిటీతో గెలిపించ లని.వరు తెలిపారు. ఈ కార్యక్రమంలో. దేవరకద్ర మండల టిఆర్ఎస్ నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ చేసి తీరుతా

(మొదటిపేజీ తరువాయి)

వచ్చిన దొంగలకు సద్దులు మోస్తున్న డీకే అరుణకు మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలోని ఓటర్లు తగిన రీతిలో బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తనపై చూపిన ప్రేమకు తన్మయత్వం చెందానని, ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలలో 5 గ్యారెంటీలను అమలు చేశామని ఆయన అన్నారు . ఇంటర్ లోనే ఆ ఎమ్మెల్యే గెలుపు కోసం కష్టపడ్డానని ఆయన గుర్తు చేశారు. గల్లి గల్లి లో వాల్ రైటింగ్స్ రాసిన తనను సీఎంను చేశారన్నారు. దేవుని సాక్షిగా పంద్రాగస్టు లోపు రుణమాఫీ చేసి రైతుల రుణం తీర్చుకుంటానని, హరీష్ రావు తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఐదు మాసాలు కూడా పూర్తికాని కాంగ్రెస్ ప్రభుత్వంను కూల్చాలని ఢిల్లీకి సద్దులు మోసే పార్టీ నాయకులు, ప్రజలను మోసం చేసిన పార్టీలు పన్నాగాలు పన్నుతూ పగటి కలలు కంటున్నారన్నారు. పదవులు, వ్యాపారాలపై ఉన్న ఆసక్తి ఈ ప్రాంత అభివృద్ధి, ఉపాధి కల్పనపై చూపని వారు మళ్లీ ఓటు అడిగే హక్కు లేదన్నారు. 70 సంవత్సరాల తరువాత మీ పాలమూర్ బిడ్డ రెండవ సిఎం అయ్యారని, ఢిల్లీ కి రాజు అయిన తల్లి కి బిడ్డనే అని, ఈ ప్రాంత బిడ్డగా నేను అభివృద్ధి చేసి పాలమూరు ఋణం తీర్చుకుంటానని ఆయన పేర్కొన్నారు. సునామిలా తరలివచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ ఈ ప్రాంత అభివృద్ధికి ఎంత చేసిన మీ అభిమానానికి సరిపోదని ఆయన అన్నారు. కేడి వచ్చిన ఢిల్లీ నుండి మోడీ వచ్చిన వాళ్లకు ఓటమి తప్పదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మహబూబ్నగర్ పార్లమెంట్ పరిధిలో మూడు రంగుల జెండా ఎగరడం ఖాయమని ఆయన అన్నారు. నేను అమెరికాలో చదువుకోలేదు, తాత ముత్తాతలు పెద్ద రాజకీయ నాయకులు లేరు, వనపర్తి లో చదువుకున్న ఈ ప్రాంతంలో తిరిగిన మంచి అవినావభవ సంబంధం ఉందని, చిన్నారెడ్డి ఎమ్మెల్యే గెలుపు కోసం కృషి చేసి గోడల మీద రాతలు రాయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఏ బి సి డి వర్గీకరణ కోసం ఢిల్లీ లో వాదించాలంటే ఎం పి అభ్యర్థి ని గెలిపించాలన్నారు. వాల్మీకి బోయలు ఎస్టీ జాబితా లో చేర్చాలన్నా, ముదిరాజ్, మాదిగల సమస్య లు పరిష్కరించాలన్న, పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు కు జాతీయ హోదా కావాలన్న కాంగ్రెస్ కేంద్రం లో అధికారం లో రావాలి, 10 ఏండ్ల కాలంలో బిజెపి ప్రభుత్వం మాట్లాడినవి ఆలోచించార అని, ఈ ప్రాతం కోసం మోడీ, కేడి ఎవరు అభివృద్ధి కోసం ప్రయత్నం చేయలేదు ఏం చేసారని డి కె అరుణమ్మ ఓటు అడుగుతున్నారని ఆయన ప్రశ్నించారు. ఎడారి భూములను పచ్చగా, నిరుద్యోగులకు ఉద్యోగాలు, పాలమూరు వలసలు ఆపాలని చూస్తుంటే రేవంత్ రెడ్డి ని అరెస్ట్ చేయాలని మోడీ చేస్తున్నాడని, రేవంత్ రెడ్డిని జైలుకు పంపి రిజర్వేషన్లు రద్దు చేయాలని కేంద్రం ఆలోచిస్తుందన్నారు. క్రశార్, సారాయి దందా, కల్లు దందా ఎవరిదీ అనేది అందరికి తెలుసునని ఆయన అన్నారు. 69 లక్షల 7500 కోట్లు రైతు బంధు వేసి గూటంలా పెరిగిన హరీష్ రావుకు దూడకు ఉన్నా బుద్ధి లేదు, మీ మామ సన్యాసి కురుమూర్తి స్వామి సాక్షిగా 15 ఆగస్టు రూ 2 లక్షల రుణమాఫీ చేసి చూపూత రాజీనామా పత్రం రెడీ చేసి పెట్టుకో స్వాతంత్ర వచ్చిన రోజు రైతులకు స్వాతంత్ర్యం ఇప్పిస్తా, వరంగల్, పాలమూర్ రంగారెడ్డి ప్రాజెక్టు కు జాతీయ హోదా అడిగితే ఏం ఇచ్చారు కేంద్రం గాడిద గుడ్డు ఇచ్చారని ఆయన దుయ్యబట్టారు.

బిజెపి ఏం ఇచ్చింది, మోడీ ఏం తెచ్చిండు అని సి ఎం రేవంత్ రెడ్డి అడిగితే గాడిద గుడ్డు ఇచ్చాడు అని ప్రజలు సమాధానం చెప్పారని అన్నారు. పాలమూరు లో వంశీ చంద్ రెడ్డి, నాగర్ కర్నూల్ లో ఎంపీ అభ్యర్థి మల్లు రవిని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

***ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ...***

పాలమూర్ రంగారెడ్డి 3 సంవత్సరాల్లో పూర్తి చేయాల్సిన పనిని 8 సంవత్సరాల నుండి పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు. కొత్తకోటలో డిగ్రీ కళాశాల కావాలని కోరడం జరిగిందని, కానాయపల్లి నిర్వాసితులకు సమస్య తీరితే దాదాపు 25 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. పాలమూర్ ను పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## తవ్వుకునోడికి తవ్వుకున్నంత

(మొదటిపేజీ తరువాయి)



కానీ వాటిని బేఖాతరు చేస్తూ... అలవాటు పడిన కొంతమంది బడా రాజకీయ నాయకుల అండతో వ్యాపారస్తులు యదేచ్ఛగా నల్ల మట్టిని ఇటుక బట్టి లకు ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు.

***అధికారులుపైకి ఆరా.. అంతర్గతంగా మామూళ్ల దందా?***

జిల్లాలో ఇంత పెద్దమొత్తంలో జరుగుతున్న మట్టి దందా పై మైనింగ్, పోలీస్, రెవెన్యూ విభాగాల అధికారులు ఆరా తీస్తున్నట్టుగా పైకి చెబుతున్నా, లోలోన వీరి సహకారంతోనే యదేచ్ఛగా ఈ దందా సాగిస్తున్నట్లు తెలుస్తోంది. అధికారుల అజమాయిషీ ఉంటే ఇలా అడ్డు అదుపు లేకుండా, విచ్చలవిడిగా టన్నుల కొద్ది మట్టిని వ్యాపారాలు ఎలా తరలిస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. పోలీస్ రెవెన్యూ అధికారులు అక్రమంగా నడుస్తున్న ఇట్టి మట్టి టిప్పర్లను సీజ్ చేయకుండా చూసి చూడనట్లుగా వ్యవహరించడంలో ఆంతర్యమేమిటో అర్థం కావడంలేదని పలు అనుమానాలు ప్రజల నుండి బలంగా వినిపిస్తున్నవి ఈలా అక్రమార్కులు మట్టిని తవ్వి అమ్ముకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నా. దీనిపై అధికారులు సరైన నిఘా పెట్టకపోవడంతో అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇంత బహిరంగంగా మట్టి రవాణా సాగుతుంటే అధికారులకు తెలియకుండా ఉంటుందా అనే ప్రశ్నలు ప్రజల్లో మొదలవుతున్నాయి. ఈ మట్టి రవాణా గత కొన్ని రోజులుగా జేసీబీ టిప్పర్ లతో కొందరు అక్రమార్కులు మట్టిని తవ్వి ఇటుక బట్టీలలతో ఇతర అవసరాల కోసం ఉపయోగించే వ్యాపారులకు ఒక్కొక్క టిప్పర్ వేలల్లో అమ్ముకుంటున్నారు. దీనిపై అధికారుల నోరు మెదపకపోవడంతో ఇదంతా వారి సహకారంతోనే జరుగుతూనే ఉంటుందనే అనుమానం ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులకు ఎన్నిమార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.

# మీ సమస్యల పరిష్కారానికి మేమున్నాం

### : విశ్రాంత ఉద్యోగస్తుల సంఘం జిల్లా అధ్యక్షులు జే. రామ చంద్రారెడ్డి



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ విశ్రాంత ఉద్యోగస్తుల సంఘం నాగర్ కర్నూల్ జిల్లా సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షులు జే.రామచంద్ర రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా దాదాపు 4,000 మంది విశ్రాంత ఉద్యోగస్తులు ఉన్నారని వారికోసం తమ సంస్థ ఆరు శాఖలను కలిగి ఉండి వారి సమస్యలను వెంటవెంటనే పరిష్కరించడం చేస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా నాగర్‌కర్నూలు, అచ్చంపేట కల్వకుర్తి, కొల్లాపూర్, బిజినేపల్లి, పాలెం శాఖలు సేవాభావం కలిగినటువంటి అధ్యక్ష కార్యదర్శులచే చక్కగా నడపబడుతున్నాయని, విశ్రాంత ఉద్యోగస్తులు ఏవైనా సమస్యలు వస్తే వెంటనే ఆయా శాఖలను సంప్రదించి పరిష్కారం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీధర్ తన కార్యదర్శి నివేదికను అందజేస్తూ గత సంవత్సరం కాలంగా వివిధ రకాలైనటువంటి 56సేవా కార్యక్రమాలను నిర్వహించి జిల్లాలో కార్యక్రమాలు నిర్వహిస్తున్న మొదటి సంఘంగా ఉన్నామని, విశ్రాంత ఉద్యోగస్తుల సామూహిక సమస్యలైన వ్యక్తిగత సమస్యలైన వెంటనే తమ దృష్టికి వచ్చినటువంటి వాటిని పరిష్కరింప చేస్తున్నామని తెలియజేస్తూ నూతనంగా రిటైర్ అయిన ఉద్యోగస్తులు అతి పెద్ద విశ్రాంత ఉద్యోగస్తుల సంఘమైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘంలో సభ్యత్వం పొంది తమ సేవలను వినియోగించుకోవాలని కోరారు , అదేవిధంగా అన్ని అనుబంధ శాఖలు చక్కగా పనిచేయడం వల్ల సభ్యులకు చక్కటి సేవలు లభిస్తున్నందుకు సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వెంకటశెట్టి తమ ఆర్థిక నివేదికను సమర్పించి ఆమోదం పొందినారు, కార్యక్రమంలో అచ్చంపేట అధ్యక్షులు నరేందర్ రెడ్డి, బిజినపల్లి అధ్యక్షులు మల్లయ్య గౌడ్,కల్వకుర్తి శాఖ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, కొల్లాపూర్ శాఖ నుంచి వెంకటేశ్వర్లు పాలెం నుంచి శారదమ్మ, నాగర్ కర్నూల్ శాఖ నుంచి బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి తోపాటు 100 మంది విశ్రాంత ఉద్యోగులు కార్యవర్గ సభ్యులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేసినట్లు తెలిపారు.

## తెలంగాణ తొలి సీఎం కెసిఆర్ పెట్టిన బిక్షే.. జిల్లా జడ్పీ ఛైర్మెన్ పదవి

### - గద్వాల ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినా కాంగ్రెస్ నాయకులకు సిగ్గు రాలేదు
### - ఆధిపత్య రాజకీయాలతో గద్వాల ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న కాంగ్రెస్ నాయకులు
### - బిఆర్ఎస్ పార్టీ గద్వాల పట్టణ అధ్యక్షులు గోవిందు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఆధిపత్య రాజకీయాలతో కాంగ్రెస్ నాయకులు గద్వాల ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ గద్వాల పట్టణ అధ్యక్షులు గోవిందు అన్నారు. శనివారం గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ సబ్బండ వర్గాల ప్రజలు పోరాటం చేసి జిల్లాను సాధించుకున్నారని తెలిపారు. మా ఎమ్మెల్యే ఆనాడు ఎలాంటి హోదా లేకున్నా అప్పటి సీఎం కేసీఆర్ ను ఒప్పించి జిల్లా ఏర్పాటుకు కృషి చేశారని వివరించారు. పోరాట ఒకరు చేస్తే అప్పనంగా వచ్చిన జిల్లా పదవిని అనుభవిస్తూ ప్రజల ఆకాంక్షను జడ్పీ చైర్మన్ సరిత నీరుకార్చారని విమర్శించారు. ఎవరి పుణ్యాన మీ నాయకురాలు జడ్పీ చైర్మన్ పదవి అనుభవిస్తున్నారో అడిగి తెలుసుకోండని హితవుపలికారు. మా ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు లేదని, అభివృద్దే ఏకైక లక్ష్యంగా పని చేస్తున్న ఎమ్మెల్యే ను విమర్శిస్తే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. మీ ఆలోచన విధానం మార్చుకొని ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తే సరే అని లేకపోతే భవిష్యత్తులో ప్రజల చేత భంగపాటు తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గద్వాల టౌన్ పార్టీ ఉపాధ్యక్షుడు ధర్మ నాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రిజ్వాన్ , సీతారాములు, గంట రమేష్, గాంధీ, రామకృష్ణ పాల్గొన్నారు.

## న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి - హైకోర్టు జడ్జి కే సురేందర్




**పాలమూరు మేజర్ న్యూస్ :** న్యాయవాదుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని హైకోర్టు జడ్జి కే సురేందర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ గార్డెన్ లో జరిగిన మహబూబ్నగర్ బారసోసియన్ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహబూబ్నగర్ జిల్లాలో న్యాయవాదుల భవన ఏర్పాటు నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. న్యాయ సేవలను ప్రజలకు అందించేందుకు న్యాయవాదులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాదులను అభినందించారు. న్యాయవృత్తిలో సేవలందించిన న్యాయవాదులను సన్మానించారు. అనుభవం కలిగిన న్యాయవాదుల చేత న్యాయవాద వృత్తులోకి నూతనంగా వచ్చే వారికి అవగాహన కలిగించేందుకు స్టడీ సెంటర్, స్టడీ సర్కిల్ ఏర్పాటుచేసి శిక్షణ బారాసోసియేషన్ దృష్టి పెట్టాలని, జిల్లాలో కొత్త కోర్టు భవనం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని హైకోర్టు జడ్జి మాధవి దేవి అన్నారు. సివిల్ సర్వీసెస్ లో ఆల్ ఇండియా మూడవ ర్యాంకు సాధించిన జిల్లాకు చెందిన డోనూరు అనన్య రెడ్డిని ప్రత్యేకంగా సన్మానించారు. బారాసోసియేన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ సురేందర్ రెడ్డి రామ్నాథ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బి పాపిరెడ్డి తెలంగాణ బారసోసియేషన్ కౌన్సిల్ మెంబర్ హనుమంత్ రెడ్డి మెంబర్ వి మనోహర్ రెడ్డి, బారోసోసేషన్ కౌన్సిల్ సభ్యులు న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే



**వడ్డేపల్లి మేజర్‌న్యూస్:** ముడ్లదిన్నె గ్రామానికి చెందిన రాజ్ న్యూస్ విలేకర్ నగేష్ తండ్రి అయినా తిమ్మరాజు అనారోగ్యంతో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న అలంపూర్ మాజీ శాసనసభ్యులు డా"వి యం అబ్రహం వారి ఇంటికి వెళ్లి వారి భోతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వడేపల్లి జడ్పీటీసీ కాశపోగు రాజు, రాజోలి జడ్పీటీసీ సుగుణమ్మ ముగన్న, వెంకటరమణ గౌడ్, పుల్లూరు మద్దిలేటి, నాగేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభాస్థలిని పరిశీలించిన కలెక్టర్ డిఐజి చౌహాన్



**ఎర్రవల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఎర్రవల్లిలో ఆదివా రం జరగనున్న సీఎం సభ ప్రాంగణాన్ని జిల్లా కలెక్టర్ సంతోష్, జిల్లా ఎస్పీ రితిరాజ్ శనివారం పరిశీలించారు. సభాస్థలి దగ్గర భద్రత ఏర్పాట్లు, సౌకర్యాలు ఏ విధంగా ఉన్నాయనేది తనిఖీ చేశారు. తరలివచ్చే జనాలకు ఇబ్బందులు తలెత్తకుండా భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ సిబ్బందికి సూచించారు. ఆనంతరం బందోబస్తు పరంగా చేయవలసిన ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు.

## కల్వకుర్తికి అన్నమలై రాక, స్థల పరిశీలన



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని శివాజీ చౌక్ వద్ద ఈనెల 6న సాయంత్రం నిర్వహించబోయే బిజెపి రోడ్ షో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తమిళనాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అన్నమలై హాజరవుతారని మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి శనివారం తెలిపారు, ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జ్ జక్క రఘునందన్ రెడ్డి, స్థానిక బిజెపి నాయకులతో కలిసి సభ స్థలిని పరిశీలించి మాట్లాడుతూ యువకులతో పెద్ద ఎత్తున రోడ్ షో కార్యక్రమం నిర్వహిస్తున్నామని మరోసారి నరేంద్ర మోడీ గెలవడం రాయమన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షుడు నరసింహ, రాంభూపాల్ రెడ్డి, అభిలాష్ రెడ్డి, నరేష్ గౌడ్, పుట్ట చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.

## ఆలయ నిర్మాణానికి సిమెంటును అందజేస్తా

### - మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ గ్రామంలో వీర నాగమ్మ దేవాలయ నిర్మాణానికి సిమెంటును అందిస్తానని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చాటబుల్ ట్రస్ట్ అధినేత, తలకొండపల్లి జెడ్పిసి ఉప్పల వెంకటేష్ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. శనివారం హైదరాబాదులోని ఉప్పల వెంకటేష్ నివాసంలో తర్నికల్ గ్రామస్తులు ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరగా వెంటనే స్పందించినట్లు తెలిపారు, అదేవిధంగా గతంలో అదే గ్రామానికి చెందిన గ్రామస్తులు గ్రామంలోని హనుమాన్ దేవయలంలో వంట గది నిర్మాణానికి సహకారం కోరగా దానికి కూడా సహకరిస్తానని చెప్పి సిమెంట్‌ను ఉప్పల వెంకటేష్ అందించడం జరిగింది, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఉప్పల వెంకటేశ్ తెలిపారు, ఈ కార్యక్రమంలో తర్నికల్ గ్రామస్తులు లింగోజీ, నాగేష్, శ్రీను తదితరులు ఉన్నారు.

# ఎన్నికల నిర్వహణలో ప్రైసైడింగ్ అధికారులదే కీలక పాత్ర

### - వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్య విలువలు కాపాడటానికి ఎన్నికలను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించడం చాలా ముఖ్యమని తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. రెండవ విడత పోలింగ్ సిబ్బంది ర్యాన్డమైజేషన్ తర్వాత వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి కేటాయించిన పి. ఒ లు సహాయ పి ఓ లకు ఎన్నికల నిర్వహణ, ఈ.వి.యంలపై శనివారం ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రోజు 360 మందికి ఒక్కో తరగతి గదిలో కొంత మంది పి. ఒ, సహాయ పి. ఒ లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ రోజున పాటించాల్సిన బాధ్యతలు, చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్, అదనపు కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ.వి.యంల నిర్వహణ లో కానీ, వివిధ రకాల ఫారాలు నింపడంలో కానీ మరేదైనా చిన్న అనుమానం వచ్చినా ఇక్కడే మాష్టర్ ట్రైనర్ ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజున మాత్రం ఒక్క తప్పు జరగడానికి వీలు లేదని తెలిపారు. పి. ఒ డైరీని బాగా చదవాలని, పోలింగ్ రోజున ప్రిసైడింగ్ అధికారి అక్కడి పోలింగ్ స్టేషన్ కు సుప్రీం బాస్‌గా ఉంటారనివారి అధికారాలను తెలియజేశారు. ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేందుకు విధుల పట్ల కఠినంగా ఉండాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు వస్తే సెక్టోరియల్ అధికారులకు తెలియజేసి సహాయం పొందాలని సూచించారు. మరో 367 మంది ప్రిసైడింగ్ సహాయ ప్రిసైడింగ్ అధికారులకు మే, 6వ తేదీన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ సారి 19 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున రెండు బ్యాలెట్ యూనిట్లు ఉంటాయని, ఈ.వి.యం ను ఎలా అనుసంధానం చేయాలో ఒకటికి రెండు సార్లు ఇక్కడే చూసుకోవాలని తెలిపారు. మాష్టర్ ట్రైనర్ లు కలెక్టర్ వెంట ఉన్నారు.

## పోలీసు తనిఖీల్లో 3,37,400/- రూపాయల నగదు పట్టివేత : ఎస్ఐ వెంకటేశ్వర్లు

**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంలో రమేష్ అనే వ్యక్తి మార్కెట్ యడ్ నుండి దామరగిద్దకు వెళుతుంటే నారాయణపేట పోలీసులు అంబేద్కర్ చౌరస్తాలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుంటే అతని వద్ద 1,60,000/- రూపాయలు పట్టుకొవడం జరిగింది. జలాల్ పూర్ చెక్పోస్ట్ వద్ద పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు, ఎస్.ఎస్.టీ టీమ్ వాహనాలు తనిఖీలు నిర్వహించగా కర్ణాటక నుండి వస్తున్న శ్రీనివాసులు వద్ద 74,200/-, హనుమంతు వద్ద 51,000/- అలాగే ఎం.డి.మిరాన్ వద్ద 52,200/-పట్టుకోవడం జరిగింది. శనివారము మొత్తం పోలీస్ తనిఖీల్లో 3,37,400/- రూపాయలు పట్టుకొని గ్రివియస్ కమిటీకి పంపించడం జరిగిందని, పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు ఎవరు 50వేల రూపాయల కంటే ఎక్కువ నగదు తీసుకువెళ్లరాదని ఒకవేళ తీసుకెళ్తే వాటికి సంబంధించిన తగు పత్రాలు ఉండాలని లేని యెడల వాటిని సీజ్ చేసి గ్రివియస్ కమిటీకి పంపించడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

# రైతుల ముంగిటనే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

### - మండల మహిళా సమైఖ్య అధ్యక్షురాలు ఇందిరమ్మ



**చిన్నంబావి మేజర్ న్యూస్:** యాసంగిలో రైతులు పండించిన ధాన్యం రైతుల ముంగిటనే కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది మండల కేంద్రంలో ఈ రోజు బెక్కెం మరియు గూడెం గ్రామాలలో మహిళ సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలను మండల మహిళా సమైఖ్య అధ్యక్షురాలు ఇందిరమ్మ ఆధ్వర్యంలో ప్రారంభించారు. మండలంలో ఈ రోజువరకు మూడు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని మండలం లో అన్ని చోట్లా మహిళ సంఘాల ద్వారానే వరి కొనుగోలు జరుగుతుందని రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం ఎక్కువ రోజులు కేంద్రాల్లో ఉండకుండా, ప్రధానంగా రవాణాలో ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకుంటామని. తూకం అయిన వెంటనే మిల్లులకు తరలించే విదంగా చేస్తామని అన్నారు ఐకెపిల ద్వారా మాత్రమే రైతులు వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దుని ఐకేపీ లను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సరైన మద్దతు ధర కల్పిస్తూ సకాలంలో రైతు ఖాతాలో డబ్బులు జమ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఏ పీ ఎం మద్దిలేటి, మందడి కృష్ణ, బిచ్చన్న, వెంకటయ్య,శేఖర్, గోవింద్ రైతులు మరియు హమాలిలు లింగుస్వామి, పింజరి లాలూ, గోవిందు పాల్గొన్నారు

## కోయిలకొండ మండల అభివృద్ధికి సహకరిస్తాం

### - నారాయణపేట భీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త రవీందర్ రెడ్డి



**కోయిలకొండ మేజర్ న్యూస్ :** కోయిలకొండ మండలంలో అభివృద్ధి పనులను ఆపకుండా యధావిధిగా కొనసాగించండి అభివృద్ధి పనులకు మండలంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు సహకరిస్తారని నారాయణపేట భీ ఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త రవీందర్ రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలో భీ ఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ, భీ ఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని ప్రజలు ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అదేవిధంగా సోమవారం సాయంత్రం 5 గంటలకు మండల కేంద్రంలో ఉన్న వివేకానంద వివేకానంద చౌరస్తాలో భీ ఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న ముఖ్యనాయకులు ,కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. జెడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య, భీ ఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మోది పురం రవి ,మల్లయ్య యాదవ్, నారాయణ గౌడ్, రాజా వర్ధన్ రెడ్డి, భీ౦రెడ్డి, నగేష్, రాజు, ఖాజా,పులి నర్సింలు పాల్గొన్నారు.

## నాటక కళాకారులనుప్రభుత్వం ప్రోత్సహిస్తుంది

### - నియోజకవర్గ సమన్వయకర్త కుంభంశివకుమార్ రెడ్డి



**కోయిల్ కొండ మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే వీధి నాటక కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కుంభం శివకుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని కొతలబాద్ గ్రామంలో నిర్వహించిన శ్రీ మద్వి విశ్వ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి జీవిత చరిత్ర వీధి నాటకాని కి కుంభం శివ కుమార్ రెడ్డి హాజరై మాట్లాడారు. వీధి నాటకాల గొప్పతనం భావితరాలకు తెలియజేసేలా ఉండాలని ఆయన కోరారు. అనంతరం కళాకారులను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు జి రవీందర్, సత్యపాల్ రెడ్డి, రవి నాయక్,పి. శేఖర్, సాయిరాం, మల్లికార్జున్, బాబు తదితరులు పాల్గొనడం జరిగింది.

## హరిత హారానికి తూట్లు పొడుస్తున్న కలప వ్యాపారులు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** అమ్మాపూర్ శివారులో కలప వ్యాపారులు పెద్దపెద్ద చెట్లనునరికి తమ వ్యాపారాన్ని సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వం అడవుల శాతం పెంచేందుకు హరితహారం అనే కార్యక్రమం తీసుకు వచ్చి ప్రతి గ్రామంలో నర్సరీలు ఏర్పాటు చేసి మొక్కలు పెంచడం నాటడం ద్వారా అడవుల శాతం పెంచేందుకు విధి విధానాలు అమలు చేస్తున్న విషయం తెలిసిందే కానీ కొందరు వ్యక్తులు రైతులతో తక్కువ ధరకు పెద్ద పెద్ద చెట్లు కొనుగోలు చేసి కూలీలను పెట్టి గుట్టుచప్పుడు కాకుండా వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. ఇలా రోజు రాత్రి సమయంలో తాము అనుకున్న స్థలానికి చేరవేస్తున్నారు. చిన్న కట్టెలు ఇటుక బట్టీ లకు, పెద్ద పెద్ద మొద్దులు కట్టెలు మిషన్ లో అమ్ముతున్నారు. ఇలా వాల్టా చట్టానికి తూట్లు పొడిచే ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చే విధానం గురించి సంబంధించిన అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పెద్ద పెద్ద మొక్కలు నరికే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని, అడవులు శాతం పెంచేందుకు హరితహారం లక్ష్యాన్ని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు పర్యావరణ నిపుణులు అంటున్నారు.

## హజ్ యాత్రికులకు హెల్త్ క్యాంపు నిర్వహణ



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్లో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.శ్రీనివాసులు ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా నుంచి హజ్‌కు వెళ్తున యాత్రికులకు హెల్త్ చెకప్ లో భాగంగా 11 మంది హజ్ యాత్రికులకు రక్త పోటు, మధు మేహం పరీక్షలు చేసి వారికి మూడు ప్రాణంతక వ్యాక్సిన్ వేశారు. పిసివి వాక్సినేషన్, పీసీవీ వాక్సిన్ అనగా ప్రాణంతకంగా మారిన న్యూమెనియా అను వ్యాధులను అరికట్టిందికే ఇచ్చే వ్యాక్సిన్ (2)%ఃూం% ఓరల్ పోలియో వాక్సిన్ పోలియో వ్యాధి రాకుండా, ఇన్ఫుఫ్లూయేంజ వైరస్ ప్రాణంతకమైన జ్వరం, తలనొప్పి వాంతులు, శరీరంపై నొప్పులు ఇన్ఫుఫ్లూయేంజ వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో డీఐవో డాక్టర్ పరిమళ, ఆర్‌బిఎస్‌కె డాక్టర్స్ మధు, చంద్రయ్య, అశోక్, నరసింహారావు, రత్నాకర్, రాము ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు

## విద్యార్థులకు ఘన సన్మానం




**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని 32 వ వార్డుకు చెందిన కుమారి చాతుర్య, గౌతమ్ యాదవ్‌లను వార్డు కౌన్సిలర్ పెండెం నాగన్న యాదవ్, సగర సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుక సత్యం సాగర్, మానవపాడు వెంకటయ్య, కురుమన్న, శ్రీనివాసులు శాలువాతో సత్కరించి అభినందించారు. సురేష్ యాదవ్,సుజాత దంపతుల కుమార్తె చాతుర్య యాదవ్ ఇంటర్మీడియట్ ఎంపీసీ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించడం ఎంతో సంతోషదాయకమన్నారు. పల్లవి, కృష్ణ యాదవుల కుమారుడు గౌతమ్ యాదవ్ పదవ తరగతిలో 10/10 జీపీఏ సాధించడం పట్ల సంతోషంతో వారిని అభినందిస్తూ మున్ముందు కూడా విద్యలో ప్రగతి సాధించాలని వారు ఆశీర్వదించారు.

## గురుకుల పాఠశాలకు 37మంది విద్యార్థులు ఎంపిక



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న పారుపల్లి గ్రామపంచాయతీ లోని శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ లో చదువుతున్నా 37 మంది విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపికయ్యారని శ్వేత విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్ జీ తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని పరీక్షల్లో మంచి మార్కులు సాధించినప్పుడే సమాజంలో గుర్తింపు ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యా యురాలు సుహార, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, యువకులు అభినందించడం జరిగిందని తెలిపారు.

## చరిత్ర విభాగాధిపతికి డాక్టరేట్ ప్రధానం



**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల చరిత్ర విభాగాధిపతి శ్రీపాద గంగాధర్ కు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ తిరుపతి పీహెచ్డీ డాక్టరేట్ డిగ్రీ ప్రధానం చేశారని శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీపాద గంగాధర్ ఎస్వీ యూనివర్సిటీ ప్రొఫెసర్ రెడ్డి పర్యవేక్షణలో హిస్టారికల్ స్టడీ ఆఫ్ గద్వాల్ సంస్థానం అనే అంశంపై పరిశోధన పూర్తి చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయ్ కుమార్ వారిని అభినందిస్తూ పాలమూరు చారిత్రక అంశాలను తన పరిశోధనల ద్వారా వెలుగులోకి తీసుకురావడం అభినందనీయమని వాక్యానించారు .భవిష్యత్ పరిశోధనల ద్వారా మరిన్ని పాలమూరు చారిత్రక అంశాలను వెలుగులోకి తీసుకురావడానికి కృషి చేయాల్సిన అవసరం ఇంకా ఉందని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు అకాడమిక్ కోఆర్డినేటర్ సురయ్య జబిన్, అర్థశాస్త్ర విభాగాధిపతి పి సుధాకర్ రెడ్డి, ఎన్సిసి ఆఫీసర్ రాజేశ్వరి, వాసంతి, రవళి, చరిత్ర విభాగ అధ్యాపకులు ఏ కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపినీ ఓడిస్తాం - సిపిఎం రాష్ట్ర నాయకుల పిలుపు



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మతతత్వ పార్టీ అయినా బిజెపిని ఓడిస్తామని సిపిఎం రాష్ట్ర నాయకులు ప్రకటించా రు శనివారం రోజు మహబూబ్ న గర్ పార్లమెంటు నియోజకవర్గం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం విస్తృతస్థాయి సమావేశం స్థానిక సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు అధ్యక్షతన జరిగిం ది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి సాగర్ మాట్లాడుతూ ఇండియా కూటమిలోని భాగస్వామ్యపక్షాలైన సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ పార్టీ (ఇండియా బ్లాక్) కూటమిలోని పక్షాలన్నీ మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ వంశీచంద్ర రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దేశంలో అభివృద్ధి గురించి చర్చ లేకుండా సెంటిమెంట్‌తో, మతోన్మాదాన్ని మైనార్టీలను బూచిగా చూపించి ఓట్లను బిజెపి అడగడం దుర్మార్గం అన్నారు. హిందూ మతోన్మాదాన్ని పెంచి ఓట్లల్లో గెలవాలని ప్రజలకు భ్రమలు కల్పిస్తున్నారని .పదేళ్ల మోడీ పాలన అవినీతి, అసమర్ధ, ధరల పెంపుదల నిరుద్యోగము, పేదరికము, అసమానతలు దేశంలో తాండవిస్తున్నాయని అందుకే బిజెపి అభ్యర్థి డీకే అరుణను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ వెంకట్ రాములు, సిపిఎం నారాయణపేట జిల్లా కార్యదర్శి వెంకటరామరెడ్డి, వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్, సిపిఎం సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ తదితరులు మాట్లాడుతూ బిజెపి ఓటమి దేయంగా కార్యకర్తలు సైనికులు లాగా ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం పని చేయాలని వారు కార్యకర్తలను కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ వంశీచందర్ రెడ్డి మాట్లాడుతూ సిపిఎం కార్యకర్తలు బర్డర్లో సైనికులు లాగా తన గెలుపు కోసం పనిచేస్తారని విశ్వాసం తనకుందని. నిస్వార్ధంగా నిక్కచ్చిగా పనిచేస్తారని .సిపిఎం సైదాంతికంగా బిజెపి భావజాలాన్ని తుద ముట్టించడమే సిపిఎం విధానమన్నారు. రాహుల్ గాంధీ కమ్యూనిస్టుల భావజాలానికి దగ్గరగా ఉంటాడని తాను కూడా అదే భావజాలంతో ఉన్నానని ఆయన తెలిపారు. ఈపది రోజుల్లో శక్తివంచన లేకుండా పనిచేసి బిజెపిని ఓడించి ఇండియా కూటమిని తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మాజీ డిసిసి అధ్యక్షులు కొత్వాల్ మాట్లాడుతూ సిపిఎం కార్యకర్తలు మొక్కలను దీక్షతో గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఇందులో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, సిపిఎం సీనియర్ నాయకులు ఆర్ రామ్ రెడ్డి, మహమూద్ , బొల్లె చంద్రకాంత్ ,గోపాల్, ఆంజనేయులు, గోపి రాజు, కడియాల మోహన్, దీప్లా నాయక్ ,జగన్, పద్మ బలరాం, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలి

### - నాగర్‌కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు సౌరబ్



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఎన్నికల నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలని షాడో రిజిస్టరును ఎప్పటికప్పుడు పరిశీలించితమవద్ద ఉన్న రికార్డులతో సరిచూసుకోవాలని నాగర్‌కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు సౌరబ్ ఆదేశించారు. సోషల్ మీడియా ద్వారా ఓటర్లను ప్రభావితం చేసే వీడియో లను, సందేశాలను పకడ్బందీగా పసిగట్టి అభ్యర్థి వ్యయ ఖాతాలో జమ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. శనివారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం వ్యయ పరిశీలకులు సౌరబ్ వనపర్తి జిల్లాను సందర్శించి జిల్లా కలెక్టర్‌తో సమావేశం అయ్యారు. వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వార్‌తో కలిసి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ద్వారా ప్రకటనలు, పెయిడ్ న్యూస్, సోషల్ మీడియా లో వచ్చే ప్రకటనలను ఏ విధంగా పర్యవేక్షిస్తున్నారు, ఇప్పటి వరకు ఎన్ని ప్రకటనలు గుర్తించారు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమీకృత కంట్రోల్ రూమ్ ను పరిశీలించిన ఆయన ఎఫ్.ఎస్ టి, ఎస్.ఎస్.టి బృందాల పనితీరును పరిశీలించారు. సి విజిల్ యాప్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు, పరిష్కరించిన సమయాన్ని ఆన్లైన్ ద్వారా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం అకౌంట్స్ బృందం తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీలో ఉన్న అభ్యర్థుల ఖర్చు,ఎన్నికల వ్యయ లెక్కింపు పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బ్యాంకు లావాదేవీలపై ప్రత్యేక నిఘా పెట్టాలని, అనుమానిత లావాదేవీలను గుర్తించి వారి పై నిఘా పెట్టాలన్నారు. 10 లక్షల కన్న ఎక్కువ డబ్బులు ఏదైనా బ్యాంకు నుండి విత్ డ్రా అవుతుందా, బ్యాంకు ద్వారా డబ్బు సరఫరా చేసే వాహనాల్లో సరైన లెక్కలు, సంబంధించిన క్యూ ఆర్ కోడ్ ఉందా అనేది చూడాలని సూచించారు. సీవిజిల్ యాప్ ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలనీ సూచించారు. అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్, ఎ.ఒభాను ప్రకాష్, డీపీఆర్ఓ సీతారాం నాయక్, తదితరులు ఎన్నికల వ్యయ పరిశీలకుల వెంట ఉన్నారు

## ఘనంగా జననేత దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు

### - కౌకుంట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు,నాయకులు






**కౌకుంట్ల మేజర్ న్యూస్:** దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి జన్మదిన సందర్భంగా శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి వారిని సతీసమేతంగా దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న జిఎంఆర్. అదేవిధంగా కుటుంబ సభ్యులతో జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి, శాలువాతో ఘనంగా సన్మానించిన టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, కౌకుంట్ల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు. ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, ధన్యవాదాలు తెలియజేసిన జిఎంఆర్. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కిషన్ రావు, కార్యకర్తలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్ - ప్రిన్సిపాల్ ,సెషన్స్ కోర్ట్ జిల్లా జడ్జి ఎం.ఆర్ సునీత




**వనపర్తి రాజీవ్ చౌక్ , మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ సురేష్ అధ్యక్షతన నిర్వహించిన అన్యువల్ డే ఫంక్షన్ లో ముఖ్యఅతిథిగా జిల్లా ప్రిన్సిపల్,సెషన్స్ కోర్ట్ ప్రధాన న్యాయ మూర్తి ఎం.ఆర్. సునీత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.సురేష్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు అందిస్తున్న కోర్సులు, విశిష్ట సేవలు, మరియు కళాశాల విద్యార్థులు సాధించిన విజయాల గురించి యాన్యువల్ రిపోర్ట్ ని చదివి వివరించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, వనపర్తి మహిళా కళాశాలలో ఎంతో అనుభవస్తులైన అధ్యాపకులచే మీకు విద్యాబోధనలు జరగడం మీ అదృష్టమని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయులు, అధ్యాపకుల పాత్ర ఎంతో కీలకమైందని, ప్రతి అధ్యాపకుడు ఎంతో శ్రమించి విద్యార్థులకు తమ జ్ఞానాన్ని ధారపోస్తారని, దానిని సద్వినియోగం చేసుకున్న ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. ఎన్ని ఆటంకాలు వచ్చినా విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, కళాశాల అధ్యాపకులకు, వనపర్తి జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని స్ఫూర్తి నింపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ ఎస్ సురేష్, వైస్ ప్రిన్సిపల్ డా. వెంకటప్రసాద్ , ఆధ్యాపక బృందంతో కలిసి వనపర్తి జిల్లా ప్రిన్సిపల్ , సెషన్స్ కోర్ట్ ప్రధాన న్యాయ మూర్తి ఎం.ఆర్ సునీత ను శాలువాతో ఘనంగా సన్మానించి బోకే ను అందించారు. అనంతరం అకాడమిక్ లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కళా ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నవాబుపేట మండల కేంద్రములో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు తామున్నామని భరోసా కల్పించేందుకు కోసం పోలీసులు శుక్రవారం నవాబుపేట మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని మరికల్, చాకలిపల్లి గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అడిషనల్ ఎస్పీ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని పోలీసులు విజయవంతంగా నిర్వహించారు.

## రేణుక ఎల్లమ్మ సేవలో డీకే అరుణ



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** తన 64 పుట్టిం రోజును పురస్కరించుకొని మాహబూబ్ నగర్ బస్ స్టాండ్ సమీపంలో లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ను దర్శించుకున్నారు మహబూబ్ నగర్ బీజేపీ అభ్యర్థి డికె అరుణ స్థానికులతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. రాబోయే ఎన్నికల్లో అఖండ విజయాన్ని అందించాలని పాలమూరు ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.

## ఇంట్లో నగదు బంగారు చోరి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో గౌడ పుల్ల రాములు ఇంట్లో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో దొంగతనం జరిగింది. ఆ ఇంట్లో 29 తులాల బంగారం10 లక్షల రూపాయల నగదు చోరీకి గురైనట్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు.శనివారం ఉదయం నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ డిఎస్పీ లింగయ్య మరికల్ సిఐ రాజేందర్ రెడ్డి ఎస్సై మురళి సంఘటన స్థలాన్ని పరిశీలించి పోలీసు జాగిలం, క్లూస్ టీంలతో వేలిముద్రలు, క్లూస్ సేకరించి ఈ దొంగతనం కేసు డిఎస్పి లింగయ్య పర్యవేక్షణలో సిఐ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చోరీ కేసు ఛేదించడానికి ప్రత్యేకంగా మూడు టీమ్ లను ఏర్పాటు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని త్వరలో పట్టుకొని బాధితులకు న్యాయం చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## కాకర్ల పహాడ్ మాజీ ఉపసర్పంచ్ బీజేపీలో చేరిక



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** కాకర్ల పహాడ్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ పాశం నరేందర్ శనివారం బిజెపి పార్టీలో చేరారు.ఆయనతోపాటు పర్వతాపూర్ మైసమ్మ దేవాలయ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పాశం నర్సింలు, శ్రీనివాసచారి, బాలస్వామి, రామస్వామి తదితరులు మహబూబ్ నగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డికె అరుణ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. వారికి ఆమె బీజేపీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డికె అరుణ మాట్లాడుతూ దేశానికి ప్రధాని నరేంద్ర మోడీ పాలన ఎంతో అవసరమని అందువల్ల యువత పెద్ద ఎత్తున బిజెపి పార్టీలో చేరి మరోసారి బీజేపీ అధికారంలోకి రావడానికి యువత ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల బీజేపీ సీనియర్ నాయకుడు బాలస్వామి ఉన్నారు.

## రాహుల్ గాంధీ సభను విజయవంతం చేయాలి



**వనపర్తి ప్రతినిధి, మేజం న్యూస్:** నేడు ఎర్రవల్లి చౌరస్తాలో సాయంత్రం నాలుగు గంటలకు నిర్వహించే జన జాతర సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మైనార్టీ నాయకులు లతీఫ్, అస్లాం, జహంగీర్, మన్సూర్, సోఫీ, షోయబ్, ఖదీర్. తదితరులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభలో రాహుల్ గాంధీ తో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యే మేఘారెడ్డి, కాంగ్రెస్ అగ్ర నాయకులు హాజరుకానున్నట్లువారుతెలిపారు.వనపర్తినియోజకవర్గ ప్రజలు,పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# తండాలలో, గ్రామాలలో తిష్ట వేసిన సమస్యలను సత్వరమే పరిష్కరించండి

- ఎంపీపీ కమల వాల్యా నాయక్ - గ్రామాలలో ఎన్నో సమస్యలు ఉన్న ఎందుకు పరిష్కరిస్తలేరు
- త్రాగునీరు, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసిన ఎంపీటీసీ వెంకట్రామ్ నాయక్
- సమయపాలన పాటించని పంచాయతీ కార్యదర్శులు
- నామమాత్రపు ప్రశ్నలతో గంట సేపట్లో ముగిసిన సర్వసభ్య సమావేశం..!





**బాలానగర్ మేజర్‌న్యూస్:** బాలానగర్ మండలంలోని వివిధ గ్రామాలు, తాండాలలో అనేక ప్రజా సమస్యలు రైతుల సమస్యలు తిష్ట వేశాయని, ముఖ్యంగా విద్యుత్తు నీటి సమస్యను పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలం అవుతున్నారని పలువురు ఎంపీటీసీ సభ్యులు అధికారులపై మండిపడ్డారు. శనివారం ఈమెరకు బాలానగర్ ఎంపీపీ కమల అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఉమ్మడి తిరుమలగిరి గ్రామపంచాయతీలో విద్యుత్ సమస్య, నీటి సమస్య అధికంగా ఉందని ఎంపీటీసీ సభ్యులు వెంకట్ రామ్ నాయక్ సభదృష్టికి తెచ్చారు. బాలానగర్ మండలంలోమూతపడిన 11 ప్రాథమిక పాఠశాలకు సంబంధించి వాడివేడిగా చర్చ జరిగింది. ఉమ్మడి తిరుమలగిరి ఎంపిటిసి వెంకట్ రాం నాయక్ వీటిపై స్పందిస్తూ సంబంధిత అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. జోగ్యా నాయక్ తండా, వాన్యవత్ తండా, ఫుల్ సింగ్ తండాలలో మిషన్ భగీరథ నీరు అవసరం మేరకు రావడం లేదని, అలాగే ఉమ్మడి తిరుమలగిరి గ్రామంలో విద్యుత్ సమస్య వలన కరెంటు ట్రిప్ కావటం, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోవడం జరుగుతుందన్నారు. అలాగే పురాతన విద్యుత్ లైన్లు పొలాల్లో వేలాడుతున్న వాటిని, అలాగే ఇంటిపై విద్యుత్ వైర్లను తొలగించాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు. ఎవరికైనా ప్రమాదం జరిగి చనిపోతే గాని అధికారులు స్పందించరా అని అధికారులను నిలదీశారు. బాలానగర్ మండలంలో మూతపడిన 11 ప్రాథమిక పాఠశాలలను తిరిగి ప్రారంభించాలని, పాఠశాలలో సరైన సిబ్బంది లేకపోవడం వల్లనే అక్కడ విద్యార్థులు రాక పాఠశాలలు మూతపడినట్లు ఆయన అన్నారు. అధికారులు చొరవ తీసుకొని పాఠశాలలో తిరిగి సిబ్బందిని నియమించి పాఠశాలలను తిరిగి ప్రారంభించాలని ఆయన కోరారు అలాగే ఉమ్మడి నేరళ్లపల్లి గ్రామపంచాయతీలోని వాయల్ కుంట తండా నేరళ్ళ పల్లి గ్రామాలలో మంచినీటి సమస్యతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని మండల కో ఆప్షన్ సభ్యులు జమీర్ పాష ఎంపిటిసి సభ్యులు లింగు నాయక్ సభ దృష్టికి తీసుకొచ్చారు సర్వసభ్య సమావేశంలో అన్ని శాఖల అధికారులు హాజరు కావాల్సి ఉన్నప్పటికీ కొన్ని శాఖల అధికారులు సర్వసభ్య సమావేశానికి హాజరు కాకపోవడం విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం ఎంతవరకు సమంజసం అని పలువు ఎంపీటీసీ సభ్యులు అసహనం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా గ్రామాలలో ఉన్న పలు సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని అలాగే జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను తీసుకెళ్తామని మండల స్పెషల్ ఆఫీసర్ బాబురావు పేర్కొన్నారు

**సమయపాలన పాటించని పంచాయతీ కార్యదర్శులు...**

బాలానగర్ మండల సర్వసబ్యా సమావేశానికి ఇతర ఎంపిటిసి సభ్యులు, పలువురు అధికారులు, ఎంపీపీ, జడ్పిటిసి తదితరులు సమయానికి హాజరైనప్పటికీ పలువురు పంచాయతీ కార్యదర్శులు మాత్రం సమయపాలన పాటించకపోవడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేశారు. సర్వ సభ సమావేశం రోజు కూడా సమయపాలన పాటించకపోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. వాస్తవానికి పలువురు పంచాయతీ కార్యదర్శులు వివిధ గ్రామాలలో తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని పలు ఇదివరకే ఆయా గ్రామాల ప్రజలు స్థానిక విలేకరుల దృష్టికి తెచ్చిన విషయం విధితమే. ఇటీవల ఉపాధి హామీ పనులపై ఆడిట్ కు వచ్చిన అధికారులకు మామూళ్లు సమర్పించి తమ తప్పులను కప్పిపించుకునే ప్రయత్నం చేశారన్న బహిరంగ ఆరోపణలు కూడా వినిపించాయి. ఏది ఏమైనా పంచాయతీ కార్యదర్శుల పనితీరుపై ఉన్నతాధికారులు నిఘా పెట్టకపోతే దేశానికి పట్టు గోమ్మలైన పల్లెలు అభివృద్ధి చెందకుండా కుంటుపడక తప్పదని పలువురు హెచ్చరిస్తున్నారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ బాబురావు, ఎంపీడీవో శరత్ చంద్ర బాబు, జెడ్పిటిసి కళ్యాణి, వైస్ ఎంపీపీ వెంకటాచారి, ఎంపిటిసి ప్రదీప్ కుమార్ గౌడ్, లింగు నాయక్, మనోజ్ఞ ప్రతాపరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## వంశీచంద్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత మనదే - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ అభివృద్ధి కోసం పార్లమెంటు అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి ని గెలిపించాల్సిన అవసరమే కాదు అది మన బాధ్యత అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మార్నింగ్ వాక్ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని క్రీడా మైదానంలో ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ఎపి జితేందర్ రెడ్డి, జీవన్ రెడ్డితో కలిసి చల్లా వంశీచంద్ రెడ్డి ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం క్రీడా సంఘాల నాయకులతో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మన జిల్లా మన అభివృద్ధి నినాదం తో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకునే అరుదైన అవకాశం మనకు లభించిందని, అన్ని రకాల క్రీడలను పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసుకుందాం అని ఆయన పిలుపునిచ్చారు. వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి సహకరిస్తానని రంజీ క్రికెట్ లాంటి రాష్ట్రస్థాయి పోటీల నిర్వాహణ చేసేవిధంగా ప్రయత్నం చేస్తానని క్రీడల కోసం అధిక నిధులు తెచ్చే బాధ్యత నాదే అని ఆయన హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్,ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, తెలంగాణ రాష్ట్ర క్రీడా సలహాదారు ఎపి జితేందర్ రెడ్డి, శివసేనా రెడ్డి, టి పిసిసి ప్రదాన కార్యదర్శి వినోద్ కుమార్, సత్తూరు చంద్రకుమార్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఎన్ పి. వెంకటేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, సీనియర్ న్యాయవాది వి మనోహర్ రెడ్డి అశ్వత్థామ రెడ్డి మరియు కోచ్ లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ జన్మదిన వేడుకలు

- శ్రీ కురుమన్న ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి









**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** పల్లె ప్రజల ఆరాధ్య దైవం ,మా కుటుంబ ఇలవేల్పు అయిన శ్రీ కురుమూర్తి స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు.శనివారం తన పుట్టినరోజు సందర్భంగా శ్రీ కురుమూర్తి స్వామి ఆలయంలో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు, నియోజకవర్గ ప్రజల దీవెనలతో నియోజకవర్గానికి అన్ని రకాలుగా అభివృద్ధి చేపడుతానని ఆయన తెలిపారు .జాతర మైదానంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ ను కట్ చేశారు .మండల కేంద్రంలో బస్టాండ్ కూడలిలో జన్మదిన వేడుకలలో పాల్గొని భారీ కేక్ ను కట్ చేశారు.అంతకుముందు ధమగ్నాపూర్ లోని తన స్వగృహంలో జన్మదిన సందర్భంగా వేద పండితులు ఎమ్మెల్యే జీఎంఆర్ దంపతులను ఆశీర్వదించారు. నియోజకవర్గం లోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే జిఎంఆర్‌ను శాలువా, పూలమాలలతో సత్కరించారు .మండలంలో ఎమ్మెల్యే జిఎంఆర్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్ధిక సాయం : ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఒకటోవార్డు రాయిగడ్డకు చెందిన సింగనమోని చిన్న రంగన్న మృతి చెందాడు. ఈ విషయాన్ని ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ చుక్క రాజు ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో, స్పందించిన ఎమ్మెల్యే వెంటనే తక్షణ సహాయంగా మేఘన్న భరోసా ద్వారా మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, రూ.5వేలు ఆర్ధిక సాయం అందించారు. నివాళులర్పించిన వారిలో సమన్వయకర్త లక్కాకుల సతీష్, పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ చుక్క రాజు, బోయ మురళి, వంశముని మోహన్, జెటి నరేష్, ఆర్‌టి కిరణ్, పానుగంటి రంజిత్, మండ్ల నరసింహ, మోహన్ రాజ్, భాస్కర్, మహేష్, చింటూలు ఉన్నారు.

## బోరు మోటర్ ప్రారంభించిన కౌన్సిలర్ బండారు కృష్ణ



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలోని 15వ వార్డులో మున్సిపల్ కౌన్సిలర్ బండారు కృష్ణ కొత్తగా బోర్ మోటర్ స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కృష్ణమోహన్, పాపిశెట్టి శ్రీనివాసులు, కొండ రాము, ఆవుల భరత్, ముంత మన్యం, మున్నూరు సురేందర్, బండారు రాజు, మోహన్ చారి, సయ్యద్, ఇంతియాజ్, ఉల్లిగడ్డల వ్యాపారులు కొండ కిషోర్, కొండ మహేష్ వార్డు ప్రజలు పాల్గొన్నారు. వార్డులో కొత్తగా బోరు మోటర్ వేయించినందుకు 15వ వార్డు ప్రజలు మున్సిపల్ కౌన్సిలర్ బండారు కృష్ణ కు కృతజ్ఞతలు తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని బోరు మోటర్ కొత్తగా ఏర్పాటు వేయించినందుకు వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు బ్లాక్ బెల్ట్ అందించిన సినీ హీరో సుమన్



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** హైదరాబాద్ లో సినీ హీరో సుమన్ చేతుల మీదుగా శనివారం బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్ అందించడం జరిగింది విద్యార్థులు మిడ్జిల్ కి చెందిన సెంట్ మేరీ హై స్కూల్ కి చెందిన విద్యార్థులు ఈ సందర్భంగా సుమన్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారని ఆలిండియా సీనియర్ కరాటే మాస్టర్ ఎండి గౌస్ తెలిపారు ఈ విద్యార్థులు జీకే మాస్టర్ షోతో ఖాన్ కరాటే ఇండియా ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటున్నారని తెలియజేశారు ఈ సందర్భంగా సినీ హీరో సుమన్ చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్ అందుకున్న నిల్వ నాయక్ అలీషా తపస్సు అంజి అభిషేక్ లను అందించడం జరిగింది అని సీనియర్ కరాటే మాస్టర్ ఎండి గౌస్ తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర స్టైల్ చీఫ్ ఇలియాస్ విద్యార్థిని మాస్టర్లను ప్రత్యేకంగా అభినందించారు

## బస్సు ప్రయాణంలో యువకునికి గాయాలు



**చిన్న చింతకుంట, మేజర్‌న్యూస్.** కదులుతున్న బస్సు ఎక్కబోయి ప్రమాదవశాత్తు యువకునికి గాయాలైన ఘటన శనివారం చిన్న వడ్డేమాన్ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలకు వెళితే గ్రామానికి చెందిన మల్లేష్ అనే యువకుడు జిల్లా కేంద్రంలో మెకానిక్ పనిచేస్తుంటాడు. ప్రతిరోజు ఉదయం 9 గంటలకు ప్రాంతంలో ఆర్టీసీబస్‌కు వెళ్తుంటాడు ఈ క్రమంలో శనివారం యధావిధిగా బస్టాండు కు రాగా బస్సులో పెద్ద సంఖ్యలో ప్రయాణికులు ఉండడంతో బస్సు డ్రైవర్ బస్టాండ్‌లో బస్సు ఆపకుండా వెళుతుండగా కదులుతున్న బస్సును ఎక్కే క్రమంలో అదుపుతప్పి యువకుడు వెనుక భాగంలో ఉన్న టైరు కింద కుడికాలు పాదం పై వెళ్లడంతో బలమైన గాయం కాగా గ్రామస్తులు అట్టి బస్సును నిలిపేసి ఆర్టీసీ బస్సు డ్రైవర్ తో వాగ్వాదానికి దిగారు. దీంతో సుమారు రెండు గంటల పాటు రోడ్డుపైనే నిలిచిపోయి రాకపోకలకు ఇబ్బంది కలిగింది. గాయమైన యువకునికి గ్రామంలోని ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యానికి జిల్లా కేంద్రానికి తీసుకెళ్లారు కుటుంబ సభ్యులు. దీంతో ఆర్టీసీ బస్సును గ్రామంలోని నిలిపేశారు. గాయమైన యువకునికి నష్టపరిహారం చెల్లించాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## రిజర్వేషన్లను రద్దు చేస్తారని తప్పుడు ప్రచారం చేస్తున్న రేవంత్ రెడ్డి

### - బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ రెడ్డి



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి రాగానే రిజర్వేషన్లను రద్దు చేస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు ప్రచారం చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ రెడ్డి ఆరోపించారు శనివారం అచ్చంపేటలోని బీజేపీ కార్యాలయంలోభూత్ కమిటీ సభ్యుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బీజేపీ పార్టీ మొదటినుండి పేదల పక్షమని ఏ%శీ% చెబుతుందో అదే చేస్తుందని అన్నారు వాజ్ పాయ్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మైనారిటీ వ్యక్తి అబ్దుల్ కలాం నీ దేశ అత్యున్నత పదవి అయిన రాష్ట్రపతిగా చేస్తే తిరిగి అధికారంలోకి వచ్చిన బీజేపీ నరేంద్రమోదీ నాయకత్వం ఓసారి దళితుడిని రెండోసారి గిరిజనుడిని రాష్ట్రపతిగా నియమించిందని సుధాకర్ రెడ్డి అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీలకు పెద్ద పీట వేసేది బీజేపీయేనని దేశ ప్రజలందరికీ అర్థమైపోయిందని సుధాకర్ రెడ్డి అన్నారు. దీనితో దేశంలో కాంగ్రెస్ పతనం ప్రారంభమైపోయిందని అన్నారు. తెలంగాణలో అత్యధిక స్థానాలలో బీజేపీ గెలుస్తుందన్న నిజాన్ని తట్టుకోలేని రేవంత్ రెడ్డి ఇప్పుడు అబద్దాలకు తెగబడి రిజర్వేషన్లు ఎత్తేస్తారని గగ్గోలు పెడుతున్నారని విమర్శించారు నరేంద్రమోదీకి పోటీగా ఎవ్వరూ లేరన్నారు ఇరవై నాలుగు గంటలు జనంకోసం తపించే నరేంద్రమోదీ చిట్ట చివరి వ్యక్తికి ఫలాలు అందేవరకు పనిచేస్తారని అన్నారు. ఇక తెలంగాణలో బిఆర్ఎస్ పని అయిపోయిందన్నారు నాగర్ కర్నూల్ లో బీజేపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ విజయాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరని అందుకు కార్యకర్తలు తొమ్మిది రోజులు సైనికుల వలె పని చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మండికారి బాలాజీ , అసెంబ్లీ కన్వీనర్ మొక్తాల రేనయ్య ,జిల్లా మాహిళామోర్చా అధ్యక్షులు బల్మూర్ జానకి,పట్టణ అధ్యక్షుడు పలుస గోపాల్ యాదవ్ , ప్రధాన కార్యదర్శి రంగినేని రవీందర్ ,చందూలాల్ ,శివచంద్ర , ఓబీసీ అధ్యక్షుడు బయ్య రాజు , సునీతాచారి, మహేశ్వరి,మహేష్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైపే ప్రజలందరు : ఎంపీ అభ్యర్థి డా.మల్లురవి, మంత్రి జూపల్లి



**పెంట్లవెల్లి మేజర్ న్యూస్ :** స్థానిక మండల కేంద్రంలో మంత్రి జూపల్లి, కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి లు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు, పెంట్లవెల్లికి విచ్చేసిన మంత్రి జూపల్లికి మరియు మల్లు రవికి మహిళలు మరియు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. అదేవిధంగా రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే మరొక ఐదు గ్యారెంటీలను, పేద ప్రజల కోసం సామల్లోకి తీసుకొస్తామని ఆయన అన్నారు, అలాగే ఉపాధిహామీ మహిళా కూలీలకు తక్కువ డబ్బులు పడుతున్నాయని, మహిళలు మంత్రి జూపల్లి దృష్టికి విషయాన్ని తీసుకుపోగా ఆయన అధికారులతో మాట్లాడి పెంట్లవెల్లి మండలానికి చెందిన గ్రామాలన్నింటికీ ఎక్కువ కూలీ డబ్బులు వచ్చే విధంగా చేస్తానని మహిళలకు హామీ ఇచ్చారు. అలాగే కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ, టిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు రెండు ఒకటే అని బిజెపి ప్రభుత్వం 400 పార్లమెంట్ సీట్లు వస్తే ,రాజ్యాంగాన్ని మార్చేయాలి అని కుట్ర చేస్తుందని, ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకర్న చేసే దిశగా బిజెపి పార్టీ ఆలోచనలు ఉన్నాయని, ఇక కెసిఆర్ విషయానికి వస్తే మాయమాటలకి పథకాలు అంకితం చేశాడని డబల్ బెడ్ రూములు ఇవ్వలేదని దళితులకు మూడెకరాల భూ పంపిణీ చేయలేదని,దళిత బంధు అందరికీ ఇవ్వలేదని, నిరుద్యోగ విద్యార్థులకు ఉద్యోగాలు వేయలేదని, కేవలం లిక్కర్ స్కంలో వారి కుటుంబం వేల కోట్లు దోచుకుందని దానికి ఫలితమే నేడు అతని కూతురు ఎక్కడ ఉందో ప్రజలకు విషయం తెలుసు అని ఆయన ప్రజలకు చెప్పారు. మే 13 వ రోజు జరిగే పార్లమెంటు ఎన్నికల్లో నాలుగో నెంబరు చేతి గుర్తుపై ఓట్లు వేసి నన్ను ఆశీర్వదించాలని ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామన్ గౌడు, డాక్టర్ మల్లయ్య, భయ్యా వెంకటస్వామి, వంగ భాస్కర్ గౌడ్, కిరణ్, ఎర్ర శీను, శేషు, పెంట్లవెల్లి మండల ప్రజలు పాల్గొన్నారు.

## జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను దర్శించుకున్న కేంద్ర మంత్రి



**అల్లంపూర్ మేజర్‌న్యూస్:** అష్టదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠంగా విరాజిల్లుతున్న జోగులాంబ దేవి బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను శనివారం రోజు కేంద్ర మంత్రి లోక్నాథ్ మురుగన్ అలంపూర్ మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు వీరికి ఆలయ చైర్మన్ చిన్న కృష్ణయ్య ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు చేశారు. ఆలయ చైర్మన్ అర్చకులు కేంద్రమంత్రికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆలయాల విశిష్టతల గురించి ఆలయ అర్చకులు కేంద్రమంత్రికి వివరించారు. ఆలయ చైర్మన్ చిన్న కృష్ణయ్య ఆలయాల అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు కేటాయించాలని దక్షిణ కాశిగా పిలవబడే బాల బ్రహ్మేశ్వర స్వామి 18 శక్తి పీఠాలలో ఐదవ శక్తి పీఠంగా విరాజిల్లుతున్న జోగులాంబ అమ్మవారి ఆలయాలకు నవబ్రహ్మ ఆలయాలను అభివృద్ధి చేసే విధంగా కేంద్రం నుండి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. అలాగే కేంద్ర పురావస్తు శాఖ నుండి ఆలయాల అభివృద్ధికి ప్రత్యేకంగా అనుమతులు ఇప్పించాలని వినతి పత్రం ఆలయ చైర్మన్, కేంద్ర మంత్రి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి అల్లంపూర్ బిజెపి నాయకులు మద్దిలేటి ఈశ్వర్ వినీత్ మల్లయ్య శరత్ బాబు నరేష్ బిజెపి మండల అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరు ఓటేసేలా ప్రచారం చేయాలి -స్వీప్ నోడల్ అధికారి

### -స్వీప్ ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్ల కు ప్రత్యేక సమావేశం




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** శనివారం మహబూబ్ నగర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో "ట్రాన్స్ జెండర్లకు" ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ట్రాన్స్ జెండర్లకు ఓటింగ్ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారిణి జరీనా అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీప్ నోడల్ అధికారి డా.శ్రీధర్ సుమన్ ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. స్వీప్ నోడల్ అధికారి మాట్లాడుతూ, ఓటరు చైతన్యం కొరకు రాష్ట్ర ఎన్నికల సంఘం పలు కార్యక్రమాలు చేపడుతోందని, అందులో భాగంగా ట్రాన్స్ జెండర్లకు ప్రత్యేక గుర్తింపుతో, ఎటువంటి బేధభావం లేకుండా, ఆత్మన్యూనతకు లోను కాకుండా ధైర్యంగా ఓటు వేస్తూ, ఇతరుల్లో అవగాహన పెంచాలని అన్నారు జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ ఒక్క ఓటు కూడా వ్యర్థం కాకుండా అందరూ ఓటింగ్ లో పాల్గొనేలా ట్రాన్స్ జెండర్లు ప్రత్యేక సమాచార దూతలుగా పని చేయాలని అన్నారు. 18 సం. దాటిన ప్రతీ ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడానికి కృషి చేయాలని అన్నారు. పలువురు ట్రాన్స్ జెండర్లు మాట్లాడుతూ వారికి పోలింగ్ స్టేషన్లలో ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆదివారం ఉదయం 7 గంటలకు స్వీప్ 5కె ర్యాలీ ఉందని అందులో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి సిబ్బంది నాగరాజు, మాసూం బాబా, సాధిక్ మరియు 40 మందికి పైగా ట్రాన్స్ జెండర్లు మరియు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ బహిరంగ సభను విజయవంతం చేయాలి



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మల్లురవి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 5వ తేదీ ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు ఎర్రవల్లిలో నిర్వహించే రాహుల్ గాంధీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. ఈ బహిరంగసభకు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారని తెలిపారు. ఈ భారీ బహిరంగ సభకు వనపర్తి నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ,పెద్దలు, పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, జడ్పిటిసి సభ్యులు, ఎంపీపీలు, మాజీ జడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు, సర్పంచులు , ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, సింగిల్ విండో అధ్యక్షులు, డైరెక్టర్లు, మాజీ అధ్యక్షులు, మాజీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ బీసీ సెల్ అధ్యక్షులు, మహిళా సంఘం అధ్యక్షులు, రైతు సంఘం అధ్యక్షులు, ఎన్ఎస్‌యుఐ కమిటీ సభ్యులు, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు, మండలాల యువజన సంఘం అధ్యక్షులు, యువకులు భారీఎత్తునహాజరై విజయవంతంచేయాలని పిలుపునిచ్చారు.

## నిరుపేద కుటుంబానికి అండగా జికేఆర్ పౌండేషన్



**దేవరకద్ర మేజర్ న్యూస్:** దేవరకద్ర మండలం చిన్న రాజమూర్ గ్రామంలో హరిజన్ రాజమ్మ అనారోగ్య కారణంగా మరణించిన విషయాన్ని జికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్ దృష్టికి తీసుకురాగా దేవరకద్ర గౌరవ శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం జికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్ మట్టి ఖర్చుల నిమిత్తం తనవంతు సహాయంగా ? 5000 /- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ శ్రీనివాస్ రెడ్డి దేవరకద్ర ఓబీసీ మండల అధ్యక్షుడు గోపాల్ యువజన నాయకులు భరత్ గ్రామ అధ్యక్షులు కుమార్ గద్మలి రాజేందర్ తునకల బాలయ్య జగన్ రెడ్డి గద్మలి రాజేందర్ హరిజన్ నవీన్ రామచంద్రి హరిజన్ శంకరయ్య ఒన్నడి రాజు అమీర్ పాష రాఘవులు జెట్టి గోపాల్ సాయిలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న హెూమ్ ఓటింగ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలో హెూమ్ ఓటింగ్ ప్రక్రియ శనివారం కొనసాగింది. హెూమ్ ఓటింగ్‌లో భాగంగా నలుగురు వృద్ధులు ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీను నాయక్ తెలిపారు. అదేవిధంగా ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ నందు 152 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా వారి ఓటుహక్కును వినియోగించుకోవడం జరిగిందని ఆయన వెల్లడించారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీల పోలింగ్ కేంద్రాలను శనివారం కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి పరిశీలించారు. అదేవిధంగా మూడు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు తగు సూచనలు సలహాలు చేశారు, ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగాలని, ప్రజలు సహకరించాలని కోరారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**మాగనూరు మేజర్ న్యూస్:** మాగనూరు మండల పరిధిలోని మందిపల్లి గ్రామంలో సాయంత్రం అబ్దుల్ పాషా వయసు ( 35 )కరెంట్ షాక్ కు గురై మరణించడం జరిగింది ఈయనకు చిన్న ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.

# ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తాము

### - నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల నియోజక వర్గ%శీ%, అనంతపురం, పూడురు, గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన జెడ్పీ చైర్మన్ గద్వాల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టి ఇంఛార్జి సరిత తిరుపతయ్య. సరిత మాట్లాడుతు.. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి నీ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులను కోరిన సరిత. రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హజరు కనున్న భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్ హామీలను నెరవేర్చిందని ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా ఈ పథకాలు అమలుకు నోచుకోలేదని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తామని, ఆగస్ట్ 15 నాటికి రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలియజేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా కుంద మల్లికార్జున్ నియామకం





**అచ్చంపేట.మేజర్ న్యూస్ :** అమ్రాబాద్ మండలం మాధవానిపల్లి గ్రామానికి చెందిన కుంద మల్లికార్జున్‌ని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియమించి ఈ రోజు జడ్చర్లలో జరిగిన సమావేశంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి నియామిక పత్రం అందజేశారు. అచ్చంపేట లో యూత్ కాంగ్రెస్ పార్లమెంటు సెక్రటరీ గా అంటూ కాంగ్రెస్ పార్టీ నిర్వహించే అనేక ఆందోళన కార్యక్రమాలలోముందు వరసలో పాల్గొని పార్టి భలోపితం కోసం కృషి చేయడం జరిగింది.. కుంద మల్లికార్జున్ గారి సేవాలను గుర్తుంచిన %ఎశ్రీఖ ఐతీ% వంశీకృష్ణ సార్ గారు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పదవి ఇప్పించడం జరిగింది.. కుంద మల్లికార్జున్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గా ఎన్నికైన సంధర్భంగా మిత్రులు అభినందించారు. అచ్చంపేట %ఎశ్రీఖ ఐతీ% వంశీకృష్ణ సార్ గారిని కుంద మల్లికార్జున్ మర్యాదా పూర్వకంగా కలిసి కృత్నతలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి గారికి కృత్నతలు తెలపడం జరిగింది. అమ్రాబాద్ %ఓజ్ఞ్ఎ ఐతీ% అనురాధ మేడం గారికి కృతజ్ఞతలు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ చెత్రు నాయక్, గారికి కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొనిదెల రాము, మాజీ సింగిల్ విండో ఛైర్మెన్ లక్ష్మణ్, జిల్ల యూత్ కాంగ్రెస్ నేతలు పవణ్, కృష్ణ, శేఖర్ వెంకట్ యాదవ్, శివా అభీ, శివా శంకర్, యూత్ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థినిని సన్మానించిన చిన్నారెడ్డి



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం టౌన్ ఎస్సీ కాలనీకి చెందిన జె.పల్లవి డాటర్ ఆఫ్ జె రవి, పెద్దమందడి బాలికల గురుకుల పాఠశాలలో చదివి ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపిసి గ్రూపులో 440 మార్కులకు గాను 432 మార్కులు సాధించినందుకు గాను ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి శ్రీరంగాపూర్ టౌన్ కి వచ్చిన సందర్భంగా అమ్మాయిని సన్మానించి స్వీట్ తినిపించి తల్లిదండ్రులను అభినందించారు భవిష్యత్తులో మంచి చదువులు చదివి తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చి జీవితంలో స్థిరపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, శ్రీరంగాపురం మండల్ జడ్పిటిసి రాజేంద్రప్రసాద్ మరియు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాముల యాదవ్, మండలం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామచంద్రయ్య యాదవ్ టౌన్ అధ్యక్షులు గోవిందు మండల ఉపాధ్యక్షులు విష్ణు, టౌన్ ఉపాధ్యక్షులు రామరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దిలేటి, పి శ్రీనివాసులు, సురేష్, సోషల్ మీడియా రమేష్ గంగాధర్ సురేష్ బహుజన రమేష్, పెబ్బేరు మండల మరియు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ లోకి బారీ చేరికలు

### పార్టీకండువా కప్పి ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత తిరుపతయ్య. మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్



**గద్వాల మేజర్‌న్యూస్:** గద్వాల పట్టణంలోని 27వవార్డ్ బిఆర్ఎస్ పార్టీని వీడిన వడ్డేకృష్ణ ఎండీ అల్తాఫ్ బి.మద్దిలేటి వి.రామకృష్ణ వి.వెంకట్రాములు బాల్యం చిన్న డౌలన్న శేఖర్ వి.శేఖర్ డి.రాజు బి.వీరేష్ వి.వెంకటేష్ వి.రంగ మరియు తదితరులు మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య గారు,27వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వామి నాయుడు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు...100 రోజుల ప్రజా ప్రభుత్వం మహాలక్ష్మి, చేయూత,గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇల్లు ఇంటి నిర్మాణంకై 5లక్షల సాయం,మహాలక్ష్మి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,28000 పై చిలుకు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, అలాగే 563 పోస్టులతో గ్రూప్1,మోగా డీఎస్సీ,సింగరేణి ఉద్యోగాలకి నోటిఫికేషన్ జారీ చేసిన కాంగ్రెస్ పార్టీ కు అండగా నిలిచి,రానున్న పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి ని గెలిపించి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కానుకగా ఇవ్వడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గద్వాల టౌన్ అధ్యక్షులు ఇషాక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిపాటి వెంకటేష్, భాస్కర్ యాదవ్, బి.కోటేష్, రంజిత్, కుమార్, క్రాంతి, నాగులు యాదవ్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొని ఇద్దరు యువకుల దుర్మరణం...





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఆగి ఉన్న లారీని ఢీకొని ఇద్దరు యువకులు దుర్మరణం చెందిన సంఘటన శనివారం కల్వకుర్తి మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వంగూరు మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన ఉడుత వెంకటేష్ (38), కల్వకుర్తి మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన బోయ రామకృష్ణ (24)లు బైకుపై తుమ్మలపల్లి నుండి కల్వకుర్తి వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో తాండ్ర గేటు సమీపంలో అజాగ్రత్తతో నడుపుకుంటూ వచ్చి ఆగి ఉన్న లారీని ఢీకొని ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై మాధవరెడ్డి వెల్లడించారు, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆసుపత్రి వద్దకు చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు, అనంతరం ఇరువురి కుటుంబాలకు పదివేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మాధవరెడ్డి పేర్కొన్నారు.

# కామర్స్ ఆర్ట్స్ రంగంలో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

## - ఎచ్ ఈసీ,ఎం ఈసీ,సి ఈసీ గ్రూపులతో విరివిగా ఉద్యోగ అవకాశాలు
## - జలజం కళాశాల డైరెక్టర్ రమేష్ గౌడ్



**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** మారుతున్న కాలానికి అనుగుణంగా పదవ తరగతి అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులు ఎక్కువగా ఎంపీసీ గ్రూపులను ఎన్నుకుంటున్నారు. ఇంటర్ అయ్యాక నీట్ మెడిసిన్‌లో ర్యాంకు రాని విద్యార్థులు మనోవేదనకు గురవుతూ డిగ్రీలో బీఎస్సీ, బిజెడ్‌సితో సరిపెట్టుకుంటున్నారు. కానీ విద్యార్థులు ముందుచూపు ఆలోచనతో ఇంటర్లో సిఈసి, హెచ్‌ఈసి, ఎంఈసీ గ్రూపులో తీసుకున్న






ట్లయితే వారికి ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయి. విద్యా ర్థులు సాంఘిక శాస్త్రం, అర్థశాస్త్రం, రాజనీతి శాస్త్రంలో విషయ పరిజ్ఞాత పెంచుకుంటే, కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సులువుగా రాసి తమ జీవిత ఆశయాలను సులువుగా చేరుకోవచ్చు. విద్యా విశ్లేషకుల అంచనాల ప్రకారం ఎంపీసీ బైపీసీ కోర్సులకు దీటుగా ఎంఈసి, హెచ్‌ఈసి, సిఈసి గ్రూపుల విద్యార్థులు కూడా జీవితంలో ఉన్నత శిఖరాలను అత్యున్నత ఉద్యోగాలను పొందే అవకాశం మెండుగా ఉన్నాయని అంటున్నారు. గతనెల 24న విడుదల చేసిన ఇంటర్మీడి యట్ పరీక్ష ఫలితాల్లో జలజం జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంఈసి,సిఈసి ఎచ్ ఈసీ సీనియర్ మరియు జూనియర్ విభాగాల్లో ఎంపీసీ బైపీసీ గ్రూపుల విద్యార్థులకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధించారని డైరెక్టర్ రమేష్ గౌడ్, ప్రిన్సిపల్ డాక్టర్ ఎండి షకిల్ విద్యార్థులను సన్మానించి అభినందించారు. సీనియర్ ఎంఈసిలో 1000గాను సోనల్ కంకణి 975 మార్కులు కల్పన 968 మార్కులు ,సీనియర్ సిఇసిలో 1000 మార్కులకు గాను శమిత 946 ఎన్ విజయ్490, మార్కులు సాధించారు. జూనియర్ ఎంఈసి లో 500 మార్కులు గాను బి వినయ్ 491 మార్కులు బి మనోజ్ కుమార్ 490 మార్కులు జూనియర్ సిసి లో 500 మార్కులకు గాను వేదిక బంగ్ 476, బి శివానందు 474 మార్కులు హెచ్టిసి లో 500 మార్కు లకు ఎన్ లక్ష్మీబాయి, 259 మార్కులు అనేక మంది విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారని డైరెక్టర్ తెలిపారు. విజయానికి కారణమైన విద్యార్థులకు అధ్యాపకులకు తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యం మరియు ప్రిన్సిపల్ అధ్యాపక సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

*- జలజం జూ కళాశాల డైరెక్టర్ ఎస్.రమేష్ గౌడ్ సందేశం*



ప్రపంచ వ్యాప్తంగా విద్య, ఉపాధి రంగాల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. జిఎస్టీ నోట్లరద్దు, నగదు రహిత విధానం, చాట్ జిపిటి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, ప్రైవేటేజేషన్, పర్యాటక రంగాలు అభివృద్ధి చెందడం వల్ల కామర్స్, మేనేజ్మెంట్ రంగాలలో ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది ఉద్యోగాలు ఏర్పడ్డాయి. ఫలితంగా సిఏ, సిఎంఏ, సీఎస్, క్లాట్‌లతో పాటు ప్రొఫెషన్ కోర్సుల్లో లక్షలాది ఉద్యోగాలు అందుబాటులోకి వచ్చాయి. ఇలాంటి సందర్భాలలో 10వ తరగతి పాసైన విద్యార్థులు ఇంటర్లో ఎం ఈ సి,సీఈసీ,ఎచ్ ఈసీ, గ్రూపులు ఎంచుకోవడం వల్ల భవిష్యత్తులో పై రంగాలలో గ్లోబల్ ప్రొఫెషనల్గా లక్షల జీతాలతో స్థిరపడే అవకాశం ఉంటుంది. ఇంజనీరింగ్ రంగం ఇప్పటికే లక్షలాది నిరుద్యోగులను సృష్టించింది. ఐ ఐటి-జె ఈ ఈ నీట్ లాంటి కఠినమైన పోటీ పరీక్షల్లో ర్యాంకులు కొందరికే సాధ్యం. ఇలాంటి సందర్భంలో తల్లిదండ్రులు ముందు చూపుతో ఆలోచించి, ఇంటర్లో ఎంఈసి, సిఈసీ, ఎచ్‌ఈసీ, గ్రూపులు ఎంచుకోవడం ఉత్తమ మార్గంగా ఉంటుందని మేము భావిస్తున్నాం. కామర్స్ మేనేజ్మెంట్ రంగాలలో 14 సం?రాలుగా వేల మంది విద్యార్థులను గ్లోబల్ ప్రొఫెషనల్గా తీర్చిదిద్దినాం అని తెలుపుటకు గర్వపడుతున్నాం అన్నారు. ***నిరంతర శ్రమ మాది. అద్భుత ఫలితాలు మీవి.***

## ఉచిత వినికిడి పరీక్షల శిబిరం (క్యాంప్)

**నారాయణపేటటౌన్, మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా పరిసర ప్రాంతాల ప్రజలకు సత్య రఘుపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వినికిడి పరీక్షలు నిర్వహిస్తున్నామని ఎస్.ఎల్.వి డాక్టర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ దగ్గరలో ఉన్న ఎస్.ఎల్.వి హాస్పిటల్‌లో నిన్న ప్రారంభించామని యథావిధిగా ఈరోజు కూడా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటలకు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పరీక్షలు నిర్వహించిన అనంతరం హియర్ రింగ్ మిషన్ పెట్టించుకునే వారికి ప్రత్యేకంగా తగ్గింపు తో అందిస్తామని చెప్పారు.

## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ, లెక్కింపు తదితర ఏర్పాట్లపై అన్ని చర్యలు తీసుకోవాలి :జిల్లా కలెక్టర్ కోయ హర్ష



**నారాయణపేట మేజర్ న్యూస్:** మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సి టీలో ఈవీ ఎం యంత్రాల లెక్కింపు స్ట్రాంగ్ రూమ్ తదితర అంశాలపై జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి శనివారం పరిశీలించారు ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి నారాయణపేట జిల్లా ఈ వీఎంల పంపిణీ ఓట్ల అనంతరం లెక్కింపు స్ట్రాంగ్ రూమ్‌ల గురించి అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అధికారులు ఉన్నారు.

## కొనసాగుతున్న ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి సేవా సమితి అచ్చంపేట వారి ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి 45 రోజుల పాటు కొనసాగిస్తామని మహిళా విభాగం జిల్లా ఇన్చార్జి సువర్ణ తెలిపారు మే 2 తేదీ నుండి 60 మంది మహిళలు యువతులకు ఉదయం 10 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉచిత ట్రైనింగ్ శిక్షణ అందిస్తున్నామని అన్నారు 45 రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించడంతోపాటు సర్టిఫికెట్ ను అందిస్తామన్నారు నైపుణ్యత అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా 18 .35 మధ్య వయసు ఉన్న మహిళలు యువతులకు శ్రీ సత్య సాయి మందిరం మారుతి నగర్ లో శిక్షణ ఇస్తున్నామన్నారు.

# మోడీతోనే దేశ భవిష్యత్ : బిజెపి అభ్యర్థి డికె అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలోనే దేశ అభివృద్ధి సాధ్యం అని ఈ దేశ భవిష్యత్తు కోసం కమలంకు ఓటువేసి గెలిపించాలని బిజెపి అభ్యర్థి డికె అరుణ కోరారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎవ్వరు ఏమి చెయ్యగలరు. ఏం చేశారు అని ఆలోచించి ఓటు వెయ్యాలని ఆమె కోరారు. ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా గ్రంథాలయంలోని బిసి స్టడీ సర్కిల్ సెంటర్‌ను సందర్శించారు. విద్యావంతులు దేశ భవిష్యత్ కోసం ఆలోచించి ఓటు వేయ్యాలని కోరారు. ఆ ప్రాంతానికి ఐఐటి, నీట్ విద్యాసంస్థలు తీసుకొస్తానని హామీ ఇచ్చారు. యువత నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ తీసుకొస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను విద్యార్థులు గమనించాలని సూచించారు. విద్యావంతులు ప్రజలను చైతన్య వంతులను చేయ్యాలని కోరారు.

# ఈవీఎంల రెండవ విడత ర్యాండమైజేషన్ పూర్తి

## - ఎన్నికలసాధారణ పరిశీలకులు, రుచేస్ జైవన్షీ, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేస్ జైవన్షీ, సమక్షంలోగుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఎదుట శనివారం ఈవీఎంల సెకండ్ ర్యాండమైజేషన్‌ని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్, జరిపారు. నాగర్‌కర్నూల్ పార్లమెంటు సెగ్మెంట్‌లోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు కేటాయించే బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్ యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేశారు. ఈ ప్రక్రియ గురించి కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు వివరిస్తూ, ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా స్క్రీన్ పై పారదర్శకంగా చూపించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్, మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్ లైన్ విధానం ద్వారా పారదర్శకంగా ర్యాండంమై జేషన్ నిర్వహించి కేటాయించడం జరిగిందన్నారు.

రెండవ ర్యాండమైజేషన్ కు సంబంధించిన హార్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండ పాటిస్తూ, పూర్తి పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ ప్రక్రియను చేపడుతున్నామని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపినారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు , ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య

లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456